నల్లగొండ జిల్లాలో రెండోరోజు ఆదివారం భారీ వర్షం కురిసింది. శనివారం ఉ దయం నుంచి ఆదివారం ఉదయం వరకు జిల్లాలో 5.2మి.మీ సగటు వర్షపాతం నమోదైంది. అత్యధికంగా నార్కట్‌పల్లిలో 32.6మి.మీ, చిట్యాల 24.0, కట్టంగూరులో 19.0మి.మీ, శాలిగౌరారం మండలంలో 16.8మి.మీ, అత్యల్పంగా హాలియాలో 0.2మి.మీ వర్షపాతం నమోదైంది. నాగార్జునసాగర్, మూసీకి వరద పోటెత్తగా, వచ్చిన నీటిని వచ్చినట్లే దిగువకు విడుదల చేస్తున్నారు. మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని, నదీ తీరగ్రామాల ప్రజలు నదిలోకి వెళ్లవద్దని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. సాగర్ నుంచి మొత్తం 5,66,494 క్యూసెక్కుల పైచిలుకు వరదను దిగువకు విడుదల చేస్తున్నారు. అడవిదేవులపల్లిలోని టెయిల్‌పాండ్ వద్ద సైతం అంతే మొత్తంలో దిగువకు నీరు వెళ్తోంది. మూసీకి ఆదివారం ఉదయం కొంత వరద తగ్గింది. 5,600 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
ఖమ్మం, మహబూబ్ నగర్
సోమవారం 2-9-2024 పేజీలు : 8

# కుండపోత



**- ఉమ్మడి జిల్లాలో భారీ వర్షం - అత్యధికంగా సూర్యాపేట జిల్లా మద్దిరాలలో 34.13సెంటీమీటర్లు - హైదరాబాద్-విజయవాడ మధ్య రాకపోకలు బంద్**

## గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా
# జరిగేలా చూడాలి



**నారాయణపేట, ఆగస్టు 31 :** జిల్లా వ్యాప్తంగా గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా భారీ భద్రత ఏర్పాట్లు చేయాలని ఎస్పీ యోగేష్ గౌతమ్ పోలీసు సిబ్బందికి సూచించారు. శనివారం ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్పీ మాట్లాడారు. సెప్టెంబరు ఏడు నుంచి ప్రారంభం కానున్న వినాయక చవితి ఉత్సవాలను ప్రజలు శాంతియుతంగా జరుపుకునేలా చూడాలన్నారు. శాంతిభద్రతల విషయంలో ఎక్కడా పొరపాట్లకు తావు ఇవ్వకుండా ప్రణాళికా ప్రకారం బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. గణేష్ మండప నిర్వాహకులు పోలీస్‌స్టేషన్‌లో తప్పనిసరి ఆన్‌లైన్‌లో అనుమతి పొందాలన్నారు. సీసీ కెమెరాలు పనిచేసేలా చూడాలని, గణేష్ ఉత్సవాలు, మిలాద్ - ఉన్ - నబీ పండుగల సందర్భంగా శాంతి సంఘ సమావేశాలు నిర్వహించాలని సూచించారు. సీఐలు, ఎస్ఐలు అప్రమత్తంగా ఉంచి, డయల్ 100 కాల్స్‌పై వెంటనే స్పందించాలన్నారు. డీఎస్పీ లింగయ్య, సీఐలు శివశంకర్, రామ్ లాల్, దుస్రూనాయక్, ఆర్ఐ నరసింహ, ఎస్ఐ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

**విధిగా హెల్మెట్ ధరించాలి**

ద్విచక్ర వాహనదారులు ప్రతీ ఒక్కరు హెల్మెట్ విధంగా ధరించాలని ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎస్పీ యోగేష్ గౌతమ్ కోరారు. శనివారం బ్లూకోర్ట్స్ పోలీసులకు హెల్మెట్ ప్రధానం చేశారు. సెప్టెంబరు ఒకటి నుంచి ట్రాఫిక్ ఉల్లంఘనలపై చర్యలు తీసుకోవాలని, ర్యాష్ డ్రైవింగ్ త్రిబుల్ రైడింగ్, నంబర్‌ప్లేట్‌లేని వాహనాలను సీజ్ చేయాలన్నారు.

# వాన వస్తే మా బజార్లో నడవలేం

**గత కొన్ని సంవత్సరాల కాలం నుండి ఇదే మా పరిస్థితి - గ్రామ కార్యదర్శికి ఎన్నోమార్లు విన్నవించిన పెడచెవిన పెట్టిన అధికారి**



**అక్షర విజేత నేలకొండపల్లి :** నేలకొండపల్లి మండలం చెన్నారం గ్రామంలో పాండవ చెలక కాలనీలో మా పరిస్థితి దారుణంగా ఉందని ఆ బజారు కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. బలమున్న వైపే సి సి రోడ్డు వేశారు. ఈ రోడ్డు పై కక్ష కట్టినట్టే ఈ రోడ్డుకి ఇంతవరకు మట్టి కూడా పోయలేదని గ్రామంలో అన్ని రోడ్లు మంచిగున్న సిసి రోడ్లు వేశారు. ఇక్కడ వర్షం వస్తే ఇండ్లలోకి నీరు పోతుందని వంద సార్లు చెప్పిన గ్రామ కార్యదర్శి ఏమాత్రం పట్టించుకోలేదు, వర్షం పడితే మనుషులు బయటికి వెళ్లలేని పరిస్థితి లో మేము ఉన్నామని ఈరోజు భారీ వర్షం కురిస్తే ఇండ్లలోకి నీరు చేరే అవకాశం ఉందని ఆ బజారు వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఉన్న ఎంపీడీవో జమాల్ రెడ్డి పైపులు వేయాలని ఎన్నోమార్లు కార్యదర్శికి చెప్పిన వేస్తాం అని వదిలేసేనాడు.. ఇప్పుడు ఈ తుపాను వలన ఇండ్లలోకి నీరు చేరి ఇండ్లు నాని కూలిపోయే పరిస్థితి కూడా ఉందని అనేక రకాల విష పాములు ఇండ్లలోకి వస్తున్నాయని బజారువాసులు చెబుతున్నారు. ఇప్పటికైనా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మా యొక్క బజారుకు సీసీ రోడ్లు వేయాలని అధికారులపై చర్యలు తీసుకోవాలని బజార్లో ఆగిన నీళ్ళని వెంటనే జెసిబి లతో బయటకి తరలించాలని కాలనీవాసులు కోరుతున్నారు

# పాలేరు దాటొద్దు

**- నియోజకవర్గంలోని నాలుగు మండలాల అధికారులకు మంత్రి పొంగులేటి ఆదేశాలు**



**అక్షర విజేత నేలకొండపల్లి :** ఖమ్మం : తెలంగాణ వ్యాప్తంగా మరో రెండు మూడు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ ప్రకటించిన నేపథ్యంలో పాలేరు నియోజక వర్గంలోని నాలుగు మండలకు చెందిన ఎంపిడిఓ లు, ఎమ్మార్వోలు, ఎంపీఓలు, స్పెషల్ ఆఫీసర్లు, విద్యుత్ శాఖ తో పాటు ఇతర శాఖల ముఖ్యాధికారులందరు నియోజక వర్గంలోనే ఉండాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. ఈ మేరకు శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. అన్ని మండలాల్లో పరిస్థితిని ఆయా సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. లోతట్టు ప్రాంతాల్లో ప్రజలకు కావాల్సిన చర్యలు చేపట్టాలన్నారు. ఎప్పటికప్పుడు తాజా పరిస్థితిని తనకు ఫోన్ లేదా మెసేజ్ ద్వారాఅం దించాలని ఆదేశించారు. వర్షాలు తగ్గుముఖం పట్టేంత వరకు తనకు తెలియకుండా నియోజకవర్గ పరిధి దాటి వెళితే వారి పై చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

# అవసరమైతే హెలికాప్టర్లు వినియోగించండి

**అధికారులకు మంత్రి పొంగులేటి కీలక ఆదేశాలు**



**అక్షర విజేత ఖమ్మం:** ఉమ్మడి ఖమ్మం జిల్లా రాష్ట్రంలోని తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలి, అవసరమైతే హెలికాప్టర్లు వినియోగించాలి రెవెన్యూ, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు, వరద ముప్పు పరిస్థితులపై ఈరోజు ఉదయం నుంచి జిల్లా కలెక్టర్లు, డిజాస్టర్ మేనేజ్మెంట్ అధికారులతో సమీక్ష పొంగులేటి సమీక్ష జరుతున్నారు. వర్షాభావం ఎక్కువగా ఉన్న ఖమ్మం, కొత్తగూడెం, వరంగల్ , సూర్యాపేట, నల్గొండ, హైదరాబాద్ తదితర జిల్లాలో నెలకొన్న పరిస్థితులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల ఎలాంటి పరిస్థితులు ఎదురైన ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్లను అప్రమత్తం చేశారు.అలాగే వరద ముప్పు ప్రాంతాల్లో సహాయక చర్యలను ముమ్మరం చేయాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలి ంచాలని, అవసరమైన ప్రాంతాల్లో పునరావాస కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలని ఆదేశాలు ఇచ్చారు. అంతేగాక రెస్క్యూటీమ్లు, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు, అవసరమైతే రక్షణ చర్యలకు హెలికాప్టర్లు వినియోగించాలని చెప్పారు. విపత్తుల నిర్వహణ విభాగం అధికారులు సిబ్బంది 24 గంటల పాటు సచివాలయంలో అందుబాటులో ఉండాలని, విద్యుత్, తాగునీటికి, రాకపోకలకు అంతరాయాలు కలగకుండా చూసుకోవా లన్నారు. ఇక భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూ రులో నెలకొన్న పరిస్థితులపై ఆ జిల్లా కలెక్టర్ ను అడిగి తెలుసుకున్నారు. తక్షణమే అక్కడ సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రాష్ట్రంలో ఎక్కడా కూడా ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరకుండా తక్షణం చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచనలు చేశారు.

## భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించిన
## జోగులాంబ గద్వాల జిల్లా బిఆర్ఎస్ నాయకులు బాసు హనుమంతు నాయుడు



**అక్షర విజేత/గట్టు:** ఈరోజు జోగులాంబ గద్వాల జిల్లా నియోజకవర్గ కేటీ దొడ్డిమండలం నందిన్నె గ్రామానికి చెందిన కురువ గంగనపల్లి నర్సన్న,గుణల హనుమంతు అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు వెంటనే విషయం తెలుసుకుని అయన స్వగృహానికి వెళ్లి వారి భౌతిక కాయానికి పూలమాల వేసి,నివాళులు అర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించి,తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో బోర్ బండి మహాదేవ్మ హేందర్, మహాదేవ్,నల్ల రెడ్డి,పొగాకు, ఈరన్న, రాముడు,రాజు ,తిరుపతి,వీరేష్ మరియు తదితరులు పాల్గొన్నారు

# చెరువుల తలపిస్తున్న పాలేరు హైవే



**అక్షర విజేత నేలకొండపల్లి :** ఎడతెరిపిలేని వర్షంతో పాలేరు జలాశయంకి చరిత్రలో లేనంత వరదనీరు రావడంతో హైవే రోడ్డుపై ప్రవహిస్తున్న నీరుపాలేరు నీటిలో చిక్కుకున్న పాలేరు వద్దెర కాలనీవాసులు సుమారు 100 కుటుంబాలని తరలిస్తున్న అధికారులు..పాలేరు జలాశయంకి బారి వరద నీరు చేరటంతో... కూసుమంచి-కిష్టాపురం, పెరకసింగారం-రాజుపేట, పాలేరు-జుజుల్ రావుపేట,పాలేరు - నరసింహులగూడెం తదితర గ్రామాలకు పూర్తిగా రాకపోకలు బంద్ నాయక్ గూడెం వరద వరదలో చిక్కుకున్న ముగ్గురిని కాపాడేందుకు ప్రయత్నిస్తున్న రెవిన్యూ,పోలీస్ అధికారులుఈ గంట వ్యవధిలోనే సుమారు 4-5 అడుగుల వరద వృద్ధుత్తి పెరగడంతో ఆందోళన చెందుతున్న అధికారులు

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**పాలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు**



**అక్షర విజేత నేలకొండపల్లి :** గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పాలేరు నియోజకవర్గ ప్రజలు. అప్రమత్తంగా ఉండాలని బచ్చలకూరి నాగరాజు అన్నారు. అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని, తడిచిన చేతులతో కరెంట్ స్విచ్ బోర్డులను, కరెంట్ స్తంభాలను తాకవద్దన్నారు.రాబోయే 3 రోజులు కూడ భారీ వర్షాలు ఉన్నట్లు వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో పొంగి పొర్లు తున్న చెరువులను, వాగులను చూడటానికి బయటికి వచ్చి ప్రమాదాల బారిన పడవద్దని, సెల్ఫీల పేరిట ప్రమాదం కొని తెచ్చుకోవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఖమ్మం జిల్లాకు రెడ్ అలర్ట్



**అక్షర విజేత ఖమ్మం :-** భారీ వర్షాల దృష్ట్యా వాతావరణ శాఖ ఖమ్మం జిల్లాకు రెడ్ అలర్ట్ ప్రకటించిందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ విజ్ఞప్తి చేశారు. కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి టెలి కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా అధికారులతో భారీ వర్షాల నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యలపై సమీక్ష నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా వాగులు వంకలు పొంగిపొర్లడంతో రహదారులు పై రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఖమ్మం సూర్యాపేట, ఖమ్మం రాజమండ్రి జాతీయ రహదారిపై మరియు ఖమ్మం బోనకల్లు, ఖమ్మం ఇల్లెందు జిల్లా నలువైపులా వరదల మాయమై రాకపోకలు నిలిచిపోయాయి. కావున ప్రజలు అప్రమత్తమై ప్రయాణాలు చేయవద్దని బయటకు రావద్దని కలెక్టర్హెచ్చరిక చేశారు. ఖమ్మం పట్టణ ప్రక్కనే ప్రవహిస్తున్నా మున్నేరు నది ఉగ్రరూపం దాల్చింది. ఈరోజు ఉదయం కల్లా నది పర్యవాహక ప్రాంతాలు ముంపునకు గురి అయినయి. లోతట్టు ప్రాంతాల ప్రజలకు హెచ్చరిక జారీ చేసి మైదాన ప్రాంతాలకు అధికారులు తరలిస్తున్నారు.

# ప్రజా పాలనలో మేనిఫెస్టోలో చెప్పిన విధంగ పాత పెన్షన్ అమలు చేయాలి



**అక్షర విజేత గద్వాల్ టౌన్:** జడివానను సైతం లెక్క చేయకుండా పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా భారీ ర్యాలీ తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల సంయుక్త కార్యాచరణ కమిటీ జోగులాంబ గద్వాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానానికి నిరసనగా సెప్టెంబర్ ఒకటవ తేదీన పెన్షన్ విద్రోహ దినంగా పాటిస్తూ, నల్ల బ్యాడ్జీలు ధరించి జిల్లా కేంద్రంలో స్థానిక టీఎన్జీవో భవన్ నుండి అంబెద్కర్ చౌక్ మీదుగా కృష్ణవేణి చౌక్ దగ్గర మానవహారంతో భారీ ర్యాలీ నిరసన కార్యక్రమం నిర్వహిం చడం జరిగింది .ఈ సందర్భంగా జేఏసి చైర్మన్ నాగార్జున గౌడ్ మాట్లాడుతూ -ప్రభుత్వ ఉద్యోగులకు భద్రత లేని కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ 1 జనవరి 2004 ఎన్డీయే ప్రభుత్వం హయాంలో పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ డెవలప్మెంట్ అథారిటీ ఆర్డినెన్సు ద్వారా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ప్రవేశం పెట్టబడి,యూపిఏ హయాంలో 2014 లో చట్టరూపం దాల్చింది.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2004 సెప్టెంబర్ 1 న ప్రవేశ పెట్టడం జరిగింది.భద్రత లేని ఈ సిపిఎస్ విధానాన్ని దేశవ్యాప్తంగా ఉద్యోగ ఉపాధ్యాయులు వ్యతిరేకిస్తుండగా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత కేంద్ర ప్రభుత్వం మరొక్కసారి రాష్ట్ర ప్రభుత్వంను ఉద్యోగులకు ఏ విధమైన పెన్షన్ విధానాన్ని ఎంపిక చేసుకుంటారని ఆప్షన్ కోరగా సిపిఎస్ విధానం నుండి వైదొలగటానికి మరో అవకాశం మన రాష్ట్రానికి వచ్చినప్పటికీ నాటి TRS ప్రభుత్వం ఆగస్టు 23,2014 న 28 జీవో ద్వారా సి పి ఎస్ విధానాన్ని కొనసాగిస్తూ రహస్యంగా అగ్రిమెంట్ చేసుకుని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులను మోసం చేసిన విషయం మీకు తెలిసిందే.ఇటీవల బీ.జే.పీ ప్రభుత్వం ఉద్యోగులకు ఏకీకృత పెన్షన్ విధానం యూ.పి.ఎస్ నూతన పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టడం జరిగింది.ఈ విధానంలో ఉద్యోగి పూర్తి పెన్షన్ పొందాలంటే 25 సంవత్సరాల సర్వీసు తప్పనిసరి కావడంతో ఎస్సీ ఎస్టీ మైనార్టీ ఓ బి సి అంగవైకల్యం గల ఉద్యోగులకు హానికల్గించే, ఆరోగ్య కార్డులు, రిటైర్మెంట్ చెల్లింపులపై టాక్స్ విషయంలో స్పష్టత లేని యూ.పి.ఎస్ విధానాన్ని కాంగ్రెస్ ఎ.ఐ.సి.సి అధ్యక్షులు ఖర్గే పత్రికా ముఖంగా ఖండించిన విషయం మీకు తెలిసిందే.ఈ యూ.పి.ఎస్ విధానంలో ప్రభుత్వ ఉద్యోగుల సొమ్మును షేర్ మార్కెట్లో పెట్టి కార్పొరేట్లకు మేలు చేస్తూ, ఉద్యోగులకు హానిచేసే గ్యారెంటీ లేని పెన్షన్ విధానాన్ని ఉద్యోగులు వ్యతిరేకిస్తుండగా సి పి ఎస్ విధానం వల్ల ఉద్యోగులకు జరుగుతున్న నష్టాలను గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల అధికారంలోకి వచ్చిన రాజస్థాన్, ఛత్తీస్గఢ్,జార? ండ్,హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాలలో పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించారని మన తెలంగాణ రాష్ట్రంలో కూడా మ్యానిఫెస్టోలో పెట్టిన విధంగా సి.పి.ఎస్ విధానాన్ని రద్దు చేసి 1980 రివైజ్డ్ పెన్షన్ రూల్స్ ప్రకారం పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రెండు లక్షల యాభై వేల ఉద్యోగ కుటుంబాలకు మేలు చేయగలరని డిమాండ్ చేయడం జరిగింది జేఏసి చైర్మన్ నాగార్జున గౌడ్, కో కన్వీనర్లు టిఎన్జీవో భీమన్న,ఆనంద్, సీపీయస్ యూనియన్ నాగరాజు ,విష్ణు, శ్రీనివాస రెడ్డి,వన్నవాడ రమేష్, ఎల్లస్వామి, గేజిటెడ్ అసోసి యోషన్ ప్రతాప్ రెడ్డి, పీఆర్టీయు తిమ్మారెడ్డి, వేణుగోపాల్, యూటీఎఫ్ తిప్పన్న, గోపాల్, టిపీఆర్టీయు తిమ్మప్ప, ఎస్టియు లక్ష్మన్న,టిటియూ బుచ్చన్న, ఎస్జిటియు గోపాల్ ,వినోద్, వర్క్ ఛార్జ్ ఎంప్లాయిస్ శ్రీనివాస్ రెడ్డి,వెంకట్రాములు, పెన్షనర్స్ యూనియన్ ప్రభాకర్ ,పరమేశ్వర్ రెడ్డి,అజ్మతుల్లా, పంచాయితీ సెక్రటరీ ఖాజా మీర్, వెంకట్ నారాయణ,హాస్టల్ వార్డెన్ సుధీర్, భాష పండితులు గజేంద్ర, మహేంద్ర, సీపీయస్ బాధ్యులు లక్ష్మి నారాయణ, ప్రతాప్, రమేష్, అంజి, పరుశరాము, ప్రతాప్ రెడ్డి, ఈశ్వర్ ,శ్రీహరి మరియు జేఏసీ భాగస్వామ్య సంఘ ప్రతినిధులు చక్రధర్ , ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లు అందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో 45 మందికి జైలు శిక్ష మరియు జరిమానా



**అక్షర విజేత గద్వాల్ టౌన్:** గద్వాల జిల్లా వ్యాప్తంగా ఆయా పోలీస్ స్టేషన్ ల పరిధిలో ఆగస్టు నెలలో పోలీస్ అధికారులు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ తనిఖీల్లో పట్టుబడ్డ వారిని గౌరవ మేజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా చాలా మందికి జైలు శిక్షలు విధించడంతో పాటు జరిమానాలు విధించడం జరిగిందనీ జిల్లా ఎస్పీ టీ శ్రీనివాసరావు తెలిపారు. ఆగస్టు నెలలో 45 మందికి ఆలంపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో-13 మందికి, కోదండాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో-9 మందికి, ఇటిక్యాల పోలీస్ స్టేషన్ పరిధిలో-10 మందికి, ఉండవల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో- 6 మందికి, మానోపాడ్ పోలీస్ స్టేషన్ పరిధిలో-7 మందికి 2 రోజుల నుండి 8 రోజుల వరకు జైలు శిక్ష విధిస్తూ మరియు ఒక్కొక్కరికీ 2000/- రూపాయాల చొప్పున గౌరవ మేజిస్ట్రేట్ జరిమానా విధించినట్లు ఎస్పీ తెలిపారు.వాహన దారులు తప్పనిసరిగా ట్రాపిక్ నియమాలను పాటిస్తూ సురక్షితంగా గమ్య స్థానాలకు చేరుకోవాలని, జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలో నిత్యం డ్రంగ్ అండ్ డ్రైవ్ టెస్ట్ తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని కావున ఎవరు కూడా మధ్యం సేవించి డ్రైవింగ్ చేసి జైలు కు వెళ్లవద్దని ఎస్పీ కోరారు.వాహనదారులు తప్పని సరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి, డ్రంక్ అండ్ డ్రైవ్ చేసి రోడ్డు ప్రమాదాలకు గురై కుటుంబాలను చిన్నాభిన్నం చేసుకోవద్దని కోరారు.వాహన దారులు మధ్యం సేవించి డ్రైవింగ్ చెయ్యడం ద్వారా వారు రోడ్డు ప్రమాదాలకు గురి అవ్వడంతో పాటు ఇతరులు రోడ్డు ప్రమాదాలకు గురి కావడానికి కారణం అవుతున్నారని తద్వార ఇరువురి కుటుంబాలు ఇంటి పెద్దదిక్కును కోల్పోయి చిన్న భిన్నం అవుతున్నాయని కావున ఎవరు కూడా మధ్యం సేవించి డ్రైవింగ్ చేయవద్దని ఎస్పీతెలిపారు.

# రామన్ పాడ్ ప్రాజెక్టుకు జలకళ

**-నిండుకుండల రామన్ పాడ్ ప్రాజెక్ట్**

**-ఆరు గేట్లు ఎత్తి 3500 క్యూసెక్కుల నీరు విడుదల**



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :** వనపర్తి జిల్లా మదనాపురం మండలం నిండుకుండల రామన్ పాడ్ పిలకల సంతరించుకుంది రాష్ట్రంలో మళ్లీ వర్షాలు దంచికొడుతున్నాయి. దీంతో ప్రాజెక్టులు నిండుకుండను తలపిస్తున్నాయి.రామన్పాడ్జలాశయానికి కూడా వరద కొనసాగుతోంది. ప్రాజెక్టు 6 గేట్ల ద్వారా 3500 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. రామన్ పాడ్ ప్రాజెక్టు ఇన్ ఫ్లో 3500 క్యూసెక్కులుగా ఉంది.ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాలకు కోయిల్ సాగర్ ప్రాజెక్టు నుండి 13 గేట్లు, సరళా సాగర్ నుండి శంకర్ సముద్రం రిజర్వాయర్ నుంచి రెండు గేట్లు ఎత్తగా వరద పోటెత్తింది. ప్రస్తుతం ప్రాజెక్టుకు వరద నీరు వచ్చి చేరుతుండడంతో 6 గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నట్లు రామన్ పాడ్ ఇరిగేషన్ ఏఈ రనిల్ రెడ్డి తెలిపారు.

# మార్కెట్ యార్డు నూతన చైర్మన్‌కు సన్మానించిన యువ నాయకులు



**అక్షర విజేత గద్వాల్ టౌన్:** గద్వాల వ్యవసాయ మార్కెట్ యార్డు నూతన చైర్మన్ గా కేటిదొడ్డి మండలానికి చెందిన కుర్వ నల్ల హన్మంతు నియామకం అయిన సందర్భంగా గద్వాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డిని నూతన మార్కెట్ యార్డ్ చైర్మన్ కుర్వ నల్లహనుమంతు ను అదే విధంగా వైస్ చైర్మన్ ని, డైరెక్టర్ లను కేటిదొడ్డి కాంగ్రెస్ యువ నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతన పాలకవర్గానికి హార్థిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నవీన్ కుమార్ రెడ్డి, గోపి, మల్లేష్ శివరాం, రవి తదితరులు పాల్గొన్నారు.

# సోమవారం రాష్ట్రవ్యాప్తంగా విద్య సంస్థలన్నింటీకి సెలవు

**అక్షర విజేత/అయిజ:**తెలంగాణ వ్యాప్తంగా గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తోన్నాయి ు.ముఖ్యంగా ఉమ్మడి ఖమ్మం,వరంగల్,నల్గొండ, మహబూబ్ నగర్ జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురిశాయి. ఈ భారీ వర్షాలు సోమవారం కూడా కురిసే అవకాశం ఉన్న వాతావరణ శాఖ తెలిపింది.దీంతో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది పాఠశాలలకు వెళ్లే పిల్లలు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు సోమవారం రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ,ప్రైవేట్ విద్యా సంస్థలన్నింటీకి రేపు సోమవారం సెలవు ప్రకటించింది వాతావరణ శాఖ తెలంగాణలోని మహబూబ్నగర్ ,నాగర్కర్నూల్ వనపర్తి,నారాయణపేట, జోగులాంబ గద్వాల, నిజామాబాద్, కామారెడ్డి, ఆదిలాబాద్,నిర్మల్ జిల్లాలకు రెడ్ అలెర్ట్ జారీ చేసింది.భద్రాద్రి కొత్తగూడెం,ఖమ్మం, కోమురం భీం, మంచిర్యాల, జగిత్యాల, జయశంకర్, ములుగు, వరంగల్, హనుమకొండ, జనగామ, వికారాబాద్,సంగారెడ్డి జిల్లాల్లో ఆరెంజ్ అలెర్ట్ జారీ చేయగా నల్గొండ,సూర్యాపేట, మహబూబాబాద ,సిద్దిపేట, రాజన్న సిరిసిల్ల,కరీంనగర్,పెద్దపల్లి, యాదాద్రి ,రంగారెడ్డి,హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి,మెదక్ జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది...



# సుంకేసుల జలాశయం కరకట్టకు మరమ్మతులు చేయించిన ఎమ్మెల్సీ

**చల్లా వెంకట్రామిరెడ్డి మరియు ఎమ్మెల్యే విజయుడు**



**అక్షర విజేత/రాజోలి:** అలంపూర్ నియోజకవర్గం జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండలం కరకట్ట కు మరమ్మతులు రాజోలి శివారులో ఉన్న సుంకేసుల డ్యామ్ కరకట్ట కు ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి ఆదేశాల మేరకు స్థానిక ఎమ్మెల్యే విజేయుడు ఆదివారం మరమ్మతులు చేయించారు.వివరాల్లోకి వెళితే సుంకేసుల డ్యామ్ పై రాజోలి వైపున గల కరకట్ట కురుస్తున్న వర్షాలకు కోతకు గురయ్యింది.ఇదే కరకట్ట 2009వరదల సమయంలో కూడా కోతకు గురై తెగిపోవటంతో గ్రామంలోకి వరద నీరు వచ్చి ముంపునకు గురయ్యింది.ప్రస్తుతం కూడా వర్షాలు ఎక్కువగా కురుస్తుండటం తో స్థానికులు ఆందోళన చెందుతున్నారు విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే విజేయుడు అక్కడకు చేరుకుని వడ్డేపల్లి గట్టు మీద నుండి టిప్పర్ల ద్వారా మట్టిని తెప్పించి కోతకు గురైన చోట వేసి మరమ్మతులు చేపట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎవరూ ఆందోళన చెందవద్దని 24 గంటలు అందరికి అందుబాటులో ఉంటామని ఏదైనా సమస్య వస్తే తన దృష్టికి తీసుకురావాలన్నారు, అధికారుల ను కూడా అప్రమత్తంగా ఉండాలన్నారుఎప్పటికప్పుడు అధికారులతో మాట్లాడుతున్నామని ఎవరూ ఆందోళన చెందవద్దని,అత్యవసరం అయితేనే బయటకు రావాలని తెలిపారు.కరకట్ట కు మట్టిని వేసి మరమ్మతులు చేయటంతో రాజోలి గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో గంగిరెడ్డి,గోవర్ధన్ రెడ్డి,బాబి,మైపాల్ రెడ్డి,సోమశేఖర్ రెడ్డి,కిరణ్ రెడ్డి అధికారులు ఎమ్మార్వో హరికృష్ణ,ఎంపీడీవో ఖజా తదితరులు ఉన్నారు

## పురాతన బావిని పూడ్చండి మహాప్రభో

**ఊరు మధ్యలో ప్రమాదానికి పొంచి ఉన్న బావి**

**పల్లె ప్రగతిలో పూడ్చాల్సిన బావిని పూడ్చకుండా పెట్టిన వైనం**

**బావిని పూడ్చివేయాలని కాలనీవాసుల వేడుకోలు**



**అక్షర విజేత ధరూర్:** ధరూర్ మండలంలోని నెట్టెంపాడు గ్రామంలో పురాతన బావి ప్రమాదానికి పొంచి ఉందని అట్టి బావిని ప్రమాదం జరగకముందే ఆ బావిని పూడ్చండి మహాప్రభో అని కాలనీవాసులు అధికారులను వేడుకుంటున్నారు. ఎస్సీ కమ్యూనిటీ హాల్ కు ఆనుకొని ఉన్న ఈ పురాతన బావి చాలా కాలంగా ప్రమాధకరంగా ఊరు మధ్యలో ఉందని దీన్ని కారణంగా ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశాలు ఉన్నాయని గ్రామస్తులు వాపోతున్నారు. గతంలో పల్లె ప్రగతి కార్యక్రమంలో భాగంగా పురాతన బావులను, ఇండ్లను పూర్తిగా పూడ్చివేయాలని అప్పటి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయగా అట్టి విషయంపై కలెక్టర్ గ్రామానికి చేరుకొని సందర్శించారు. ఈ విషయంపై అప్పటి నుంచి ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదని గ్రామస్తులు తెలిపారు. ఇప్పుడైనా అధికారులు స్పందించి ఈ పురాతన బావిని సందర్శించి ప్రమాదాలు జరుగక ముందే ఈ బావిని పూడ్చివేయాలని అధికారులను వేడుకుంటున్నారు.

# రేపు జిల్లా కలెక్టర్‌నీ కలువనున్న అఖిల పక్షం



**అక్షర విజేత అయిజ:** అలంపూర్ నియోజకవర్గం జోగులాంబ గద్వాల్ జిల్లా అయిజ మండల కేంద్రంలో 3వరోజు అయిజ లో అఖిలపక్ష కమిటీ సమావేశం అధ్యక్షులు చాకలి ఆంజనేయులు ఆధ్వర్యంలో పలు అంశాలపై చర్చ జరిపింది అయిజ మండల కేంద్రం లో 30 పడకల హాస్పిటల్ ను ప్రజలకు వినియోగంలోకి తీసుకురావాలి.హాస్పటల్లో నీటి కొరత,కరెంటు కొరత,సిబ్బంది కొరత ఉన్నది దీనిపై కూడా ప్రభుత్వము దృష్టి పెట్టాలని కోరుచున్నాము.ముఖ్యంగా ఐజ మండలంలోని అనేక పాఠశాలలో టాయిలెట్స్ కొరత నీటి కొరత కాంపౌండ్ల కొరత టీచర్ల కొరత గదుల కొరత లాంటి సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకుపోవడానికి రేపు కలెక్టర్ ను అఖిలపక్ష కమిటీ కలవనుంది ముఖ్యంగా గత వారం రోజులుగా అక్షలపక్ష కమిటీ మండలంలోని అనేక గ్రామాల పాఠశాలల సమస్యలను తెలుసుకొని ఎంఈఓ దృష్టికి తీసుకురావడం జరిగింది.తన పరిధిలో లేని సమస్యలను కలెక్టర్ కి విన్నవించాలని ఎంఈఓ చెప్పారు ముఖ్యంగా ఉపాధ్యాయులు సమయ భావాన్ని పాటించే విషయాన్ని తాను చూస్తానని మిగతా ఆర్థికపరమైన, వ్యవస్థాపరమైన అంశాలను టీచర్ల కొరతను కలెక్టర్ దృష్టికి తీసుకుపోవాలని సూచించారు చాలా సమస్యలతో పాటు బస్సు సౌకర్యము కల్పించే తక్షణ అవసరం ఉన్న పులికల్లు ఎమ్మిగనూరు బస్సులు పునరుద్ధరించాలని పునరుద్ధరించకపోతే ఆందోళన చేస్తామని పలు గ్రామాల విద్యార్థులు ఆందోళన పడుతున్న విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకురావాలని అఖిలపక్షం తీర్మానించింది.ముఖ్యంగా రాయచూరు ఐజ కు తెలంగాణ బస్సులు లేకపోవడం వల్ల సుమారు 20 గ్రామల ప్రజలు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న విషయాన్ని కలెక్టర్ మరియు డిఎం దృష్టికి పోవాలని ఈరోజు సమావేశంలో తీర్మానం చేయటం జరిగింది.వీటితోపాటు ఐజలో ప్రధానమైన వాగుల్లో ఉన్న చెట్లను మురికి కంపలను తొలగించక పోవడం వల్ల ఐజలో అనేక ప్రాంతాల్లో ముంపుకు గురవుతున్న విషయాన్ని కూడా కలెక్టర్ దృష్టికి తీసుకురావాలని అఖిలపక్షం తీర్మానించింది రేపు కలెక్టర్ ని కలవడానికి అన్ని పార్టీల సంస్థల రైతు సంఘాలు కార్మిక సంఘాలు విద్యార్థి సంఘాలు కలిసి రావాలని అఖిలపక్షం కోరుతున్నది. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి దండోరా ఆంజనేయులు,నాగర్ దొడ్డి వెంకటరాములు,కురువ పల్లయ్య,మెడికల్ తిరుమల్ రెడ్డి, డాక్టర్ తాహెర్,రంగు మద్దిలేటి, జగపతి రెడ్డి,మారెప్ప,జోగు కృష్ణ, రంజిత్,నీలకంఠం,రాఘవేంద్ర రెడ్డి, విశ్వనాథరెడ్డి పాల్గొన్నారు..

# లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్యే : మట్టా



**అక్షర విజేత / సత్తుపల్లి :** భారీ వర్షాల నేపథ్యంలో సత్తుపల్లి నియోజకవర్గంలోని సత్తుపల్లి, వేంసూరు మండలాల్లోని లోతట్టు ప్రాంతాలను ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ఆదివారం పరిశీలించి సంబందిత అధికారులను అప్రమత్తం చేశారు. లోతట్టు ప్రాంత ప్రజలతో మాట్లాడి వారికి ధైర్యం నింపారు. లోతట్టు ప్రాంతంలో నివాసం ఉండే ప్రజలకు కావలసిన అన్ని ఏర్పాట్లను అధికారులు సిద్ధం చేయాలని ఆదేశించారుఅవసరమైతే పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. ఎటువంటి అవాంఛనియా సంఘటనలు జరగకుండా చూడాలన్నారు. భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అత్యవసరమైతే తప్ప ప్రజలు ఎవరు బయటకు రావద్దని కోరారు. విద్యుత్తు కనెక్షన్లు, విద్యుత్ మోటర్ల వద్దకు వెళ్ళద్దని సూచించారు. వాగులు, చెరువుల దగ్గరికి ఎవరు వెళ్లొదన్నారు. ఏమైనా సమస్యలు తలెత్తితే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలన్నారు. వర్షం, పిడుగు పాటుల వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున ఎవరు శిదిలావస్థ భవనాల కింద కానీ, చెట్ల కింద కానీ ఉండవద్దని సూచించారు. యువత సెల్ఫీలా కోసమని పొంగుతున్న చెరువులు, వాగులు వద్దకు వెళ్లి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని సూచించారు. కాంగ్రెస్ శ్రేణులు సహాయక చర్యల్లో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజయకుమార్, కాంగ్రెస్ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో 'రామ' సహాయక చర్యలు

**-వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన ఎంపీ- పరిస్థితిని సీఎం రేవంత్ రెడ్డికి ఫోన్ ద్వారా వివరించిన ఆర్ ఆర్ ఆర్**



**అక్షర విజేత ఖమ్మం:-** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రజలు పడుతున్న ఇబ్బందులను పరిశీలించి వాటిని పరిష్కారించేందుకు ఖమ్మం ఎంపీ రామసహాయం నరేష్ రెడ్డి స్వయంగా ఖమ్మం, పాలేరు నియోజకవర్గాల్లో పర్యటించారు. ఉదయం ఎనిమిది గంటల నుంచి సాయంత్రం వరకు ఆయా ప్రాంతాల్లో పర్యటిస్తూ పరిస్థితిని సమీక్షించారు. సీఎం రేవంత్ రెడ్డికి ఫోన్ ద్వారా ఈ రెండు నియోజకవర్గాల్లో నెలకొన్న పరిస్థితిని వివరించారు. అదేవిధంగా ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల కలెక్టర్లతో ఫోన్ లో మాట్లాడి వరద ప్రభావిత ప్రాంతాల్లో తీసుకుంటున్న చర్యల గురించి ఆరా తీశారు. సహాయ బృందాలను రప్పించి వరదలకు ఇండ్లలో, రహదారుల పై చిక్కుకున్న వారిని కాపాడాలని సూచించారు. ఖమ్మంలోని పెద్దకూరగాయల మార్కెట్, జూబ్లీక్లబ్, కాల్వొడ్డుతో పాటు పాలేరులోని కరుణగిరి, జలగం నగర్, నాయుడుపేట, రాజీవ్ గృహకల్ప, పోలేపల్లి తదితర గ్రామాల్లో ఎంపీ పర్యటించారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులుచూసిచలించిపోయారు. వీలైనంత త్వరగా వర్షాల వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలకు పరిష్కారం చూపేందుకు యంత్రాంగం కృషి చేస్తుందని ఎంపీ రఘురాం రెడ్డి తెలిపారు.

# భారీ వర్షాలు నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి

**నది తీరా గ్రామాలలో, వాగులు వద్ద ఏలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని**

**జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్**



**అక్షర విజేత జోగులాంబ గద్వాల ప్రతినిధి.:** జిల్లాలో కోరుతున్న భారీ వర్షాలను దృష్టిలో పెట్టుకొని అధికారులందరూ సమన్వయనంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఆదివారం ఎర్రవల్లి మండల పరిధిలోని బీచ్పల్లి పుష్కర్ ఘాట్ వద్ద కృష్ణ నీటి ఉదృతి, షేక్ పల్లివాగు.పరిసర. ప్రాంతాల్లో పరిస్థితిని, ఉండవెల్లి మండలము లోని మెన్ని పాడు వాగును, మనో పాడు మండల పరిధిలోని లోని నారాయణ పూర్ దగ్గర రైల్వే అండర్ బ్రిడ్జి పరిసరాలను జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు తో కలిసి జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ పరిశీలించారుఈ సం దర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాల కారణంగా బీచ్ పల్లి పుష్కర్ ఘాట్ దగ్గర నీటి మట్టం పెరిగినందున, ప్రజలను నీటిలోకి రాకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు. పుష్కర్ ఘాట్ వద్ద మత్స్యకారులు చేపల వేటకు వెళ్లడం నిలిపివేయాలని కలెక్టర్ సూచించారు. పోలీసు అధికారులు, రెవెన్యూ అధికారులు, ఇతర అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు సురక్షిత వాతావరణం కల్పించాలన్నారు. ఎక్కడ ఏం జరుగుతుందో వెంటనే తెలియజేయడానికి సంబంధిత అధికారులందరూ కలిసి ఒక వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు ఎర్రవల్లి సమీపంలో లోని వాగును సందర్చించారు .ఎర్రవల్లి నుండి ఐదు గ్రామాలకు షేక్ పల్లి, దువాస్ పల్లి, బీ వీరాపురం, సాసనూల్, కారుపాకుల గ్రామాలకు వెళ్లే వాహనాల రాకపోకలను నిషేధిస్తూ, ఇతర ప్రాంతాల మీదుగా దారి మళ్లించాలని, అందుకు సంబంధించి ఎర్రవల్లి స్టేజ్ దగ్గర సూచికల బోర్డు ఏర్పాటు చేయాలని సూచించారు. మెన్నీ పాడు ప్రజలకు ఇతర మార్గాల ద్వారా రాకపోకలు ఏర్పాటు చెయ్యాలని, రైల్వే అండర్ బ్రిడ్జి దగ్గర నీరు నిల్వ ఉంచకుండా అండర్ డ్రైనేజీ కెనాల్ ఏర్పాటు చెయ్యాలని అధికారులకు సూచించారు.ఆర్ అండ్ బి అధికారులకు అవసరమైన నిర్మాణాలు అత్యంత వేగంగా చేపట్టాలని, ప్రత్యేకించి వాగులను మరమ్మతులను తక్షణమే పూర్తి చేయాలని ఆదేశించారు.ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడి వారు ఎదుర్కొంటున్న సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. ప్రజలు వాతావరణ పరిస్థితుల గురించి ఎప్పటికప్పుడు సమాచారాన్ని సంబంధిత అధికారులకు అందించాలని అన్నారు.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రోడ్ల పై ఉదృతంగా ప్రవహిస్తున్న వాగుల వద్దుకు ఎవ్వరిని రానివ్వకుండా రెండు వైపులా బారికెడ్స్ ఏర్పాటు చెయ్యాలని, నిత్యం గస్తీ పోలీస్ సిబ్బంది అక్కడే ఉండి ఇతర శాఖల అధికారులతో అవసరమైన ఏర్పాట్లు చేసి ప్రజలకు ఇబ్బందులు రాకుండా చూడాలని, కనెక్టివిటీ కట్ అయిన గ్రామాలకు ట్రాఫిక్ డైవర్షన్ చేయలనీ అన్నారు.ఈ కార్యక్రమం లో ఆలంపూర్ సీఐ రవి బాబు,తహసీల్దార్ ధరణి, ఎం.పి.డి.ఓ అజర్ మోహి ఉద్దీన్ , ,ఆర్ అండ్ బి డి.వై ఈ.ఈ కిరణ్ , ఇటిక్యాల , కోదండపూర్, మనో పాడ్ ఎస్సై లు వెంకటేష్, స్వాతి , చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సమకాలీన సమాజ ఔన్నత్యానికి ప్రతిరూపం

**ఖండాంతరాలకు వ్యాప్తి చెందిన మేధా సంపత్తిచరిత్ర సృష్టించిన - విశిష్టమైన కళాశాల యస్ఆర్ బిజీయన్ఆర్ కళాశాల**




**అక్షర విజేత ఖమ్మం :-**యస్ఆర్ బిజీయన్ఆర్ కళాశాల సామాజిక ఔన్నత్యాన్ని నిలబెట్టి మూడు జిల్లాల ప్రజలకు జ్ఞానగవాక్షంగా నిలిచింది. తొలిసారి వినూత్నంగా కళాశాల పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం (1956-2023) జరుగుతున్న నేపథ్యంలో విద్యారంగంలో ఈకళాశాల సృష్టించిన చరిత్ర విశిష్ట మైనది. ఖమ్మం ఖిల్లాకి ముకుటంగా నిలిచిన కళాశాల పంచిన విజ్ఞాన వీచికలు, అపార జ్ఞానంతో వేలాది కుటుంబాలకు ఉపాధి మార్గం అయ్యింది. ఎన్నోరంగాల్లో ఈకళాశాల పూర్వ విద్యార్థుల కృషి అపూర్వంగా నిలిచింది. ..విజ్ఞానంతోపాటు సామాజిక అనుభవం అందించడంలో కళాశాల ఔన్నత్యం కొలమానంగా నిలిచింది.1956లో ఖమ్మం జిల్లా ఏర్పాటుతో పురుషుడు పోసుకున్న ఈకళాశాల 7దశాబ్దాలుగా ఉమ్మడి ఖమ్మం జిల్లాతోపాటు, నల్గొండ జిల్లాలోని కోదాడ, సూర్యాపేట, వరంగల్ జిల్లాలోని మహభూబా బాద్, మరిపెడ ప్రాంతానికి విద్యను పంచిన విజ్ఞానమాతగా గౌరవం పొందింది. ఈకళాశాల రాజకీయ చైతన్యానికి పట్టుగొమ్మలుగా నిలిచింది. కళాశాల పూర్వ విద్యార్థులు స్థానిక ప్రజాప్రతినిధులుగా కోకొల్లలుగా సేవలు అందించారు. ఈకళాశాల పూర్వ విద్యార్థులు నల్లమోతు భాస్కరరావు (మిర్యాలగూడ), కొండబాల కోటేశ్వరరావు (మధిర), నల్లగట్ల స్వామి దాస్ (తిరువూరు), బాణోత్ మదన్ లాల్ (వైరా) మాజీ శాసనసభ్యులుగా సేవలందించారు. ఈకళాశాల విద్యార్థి పల్లా రాజేశ్వర రెడ్డి ప్రస్థుతం జనగాం శాసనసభ్యులుగా ఉన్నారు. అంతేకాకుండా పూర్వ విద్యార్థులు పోట్ల నాగేశ్వరరావు, తాత మధు లాంటివారు యంయల్సీలుగా పనిచేశారు. ప్రస్థుతం రాజ్యసభ సభ్యులు, మెట్రో డ్రగ్స్ అదినేత బండి పార్థ సారధిరెడ్డి ఈకళాశాల విద్యార్థినే! ఉభయ తెలుగు రాష్ట్రాలలో విప్లవోద్యమం మూలపురుషులైన బత్తుల వెంకటేశ్వరరావు, రాయల సుబాష్ చంద్రబోస్, బోగా శ్రీరాములు, గాదె మాధవరెడ్డి(దివాకర్), పోటు పుల్లయ్య, పోటు రంగారావు, వడ్డెల్లి కృష్ణమూర్తి, నంబూరి సీతారామారావు, సాదినేని వెంకటేశ్వరరావు, యం.శ్రీనివాస్, బండిరమేష్, చంద్రారెడ్డి లాంటివారు ఎందరో ఉన్నారు. సిపియం నాయకులు పోతినేని సుదర్శన్, సిపిఐ నాయకులు బాగం హేమంత్ రావు లాంటి ఎందరో వామపక్ష రాజకీయ నేతల పుట్టినిల్లుగా ఖ్యాతిగాంచింది ఎస్ ఆర్ అండ్ బిజిఎన్ఆర్ఈకళాశాల. ఈకళాశాల నుండి న్యాయమూర్తులు, పాలనా విభాగాల అధిపతులు, బోధనా రంగంలో అపూర్వ మేధస్సు కనిపించిన ఉద్దండులు ఎందరో ఉన్నారు. ఎందరో పారిశ్రామిక వేత్తలుగా, బయోటెక్ కంపెనీ అదినేతలుగా ఈకళాశాల విద్యార్థులు ఎదిగి వేలాదిమంది ఉపాధి బాట పట్టారు. అంతేకాకుండా ఇంకెందరో పూర్వ విద్యార్థులు ప్రతిభావ ంతులైనడాక్టర్లు ,ఇంజనీర్లు,ఉ పాధ్యాయులుగా సేవలందిస్తున్నారు. ఇప్పుడున్న, ఉద్యోగులు, రిటైర్ ఉద్యోగులలో 70శాతం మంది ఈకళాశాల ఉత్పత్తినే! అంతేకాదు, కళారంగం, క్రీడారంగంలో అత్యంత ప్రతిభ కనబరిచిన ఘనత ఈకళాశాల పూర్వ విద్యార్థులకుంది. ఊరుమ్మడి బ్రతుకు, చలి చీమల ఫేం నటుడు సత్యేంద్రకుమార్, ప్రముఖ హాస్య నటుడు బాబూమోహన్ ఈకళాశాల పూర్వ విద్యార్థులే. వందలాది ఉత్తమ జర్నలిస్టులు, కవులు, కళాకారులకు పుట్టినిల్లుఈకళాశాల. మనదేశంలోనే కాక ఈకళాశాల పూర్వ విద్యార్థుల ప్రతిభ, ఖ్యాతి ఖండాంతరాలకు వ్యాపించింది. 70ఏళ్ళుగా విద్యారంగంలో విశిష్టత సంతరించుకున్న యస్ఆర్ బిజీయన్ఆర్ కళాశాల ఇప్పటికీ తెలంగాణా రాష్ట్రంలో న్యాక్ ప్లస్, ప్లస్ గుర్తింపుతో అగ్రస్థానం నిలబెట్టుకుంది. ఇంత విశిష్ట మైన ఈకళాశాల తన జ్ఞాపకాలు నెమరు వేసుకునేందుకు ఈనెల 8న కళాశాల పూర్వ విద్యార్థుల అపూర్వసమ్మేళనం జరుపుకుంటుంది. ఇంతటి మహోన్నత ఈ కార్యక్రమం జయప్రదం కావాలని ఆశిద్దాం

# వీపనగండ్ల,గోవర్ధనగిరి మధ్య వరద ప్రవాహం

**వివిధ గ్రామ ప్రజలు ఎవరు కూడా ప్రయాణం చేయవద్దని సూచన**

**ప్రత్యేక అధికారి తహసిల్దార్ వరలక్ష్మి**



**అక్షర విజేత వీపనగండ్ల:** వీపనగండ్ల మండల పరిధిలోని గోవర్ధనగిరి, వీపనగండ్ల గ్రామాల మధ్య వరద ప్రవాహం ఉధృతిగా ప్రవహిస్తుందని ప్రత్యేక అధికారి తహసిల్దార్ వరలక్ష్మి పర్యవేక్షించి రాకపోకలను నిలిపివేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివిధ గ్రామాల ప్రజలు ఎవరు కూడా ఈ రహదారి వెంట ప్రయాణం చేయొద్దని సూచనలు ఇచ్చారు. వరద ప్రవాహం ఉదృతిగా ఉంది,కాబట్టి అత్యవసర సమయంలో మాత్రమే బయటికి రావాలని సూచించారు. ఇదే కాకుండా చాపల వేటకు ఎవరు కూడా రావద్దని ప్రత్యేక అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు సురేష్ రెడ్డి, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**అశ్వారావుపేట నాయకులు జూపల్లి రమేష్**



**అక్షర విజేత అశ్వారావుపేట :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం వ్యాప్తంగా గత మూడు,నాలుగు రోజులుగా వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని. అశ్వారావుపేట సీనియర్ కాంగ్రెస్ నాయకులు జూపల్లి రమేష్ ప్రజలను కోరారు. భారీ వర్షాలతో వాగులు,వంకలు పొంగిపొర్లుతున్నాయి. అని అందువలన అత్యవసరం అయితేనే ప్రజలు ఇంటి నుండి బయటకు రావాలని, విద్యుత్ స్తంభాలు తాకరాదాని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజలకు ఎద్దైనా ఇబ్బందులు ఉంటే అధికారులకు సమాచారం ఇవ్వాలని తక్షిణమే అధికారులు వారికి కావాల్సిన సహాయ చర్యలు తీసుకుంటారని తెలిపారు. కనుక అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజలు జాగ్రత్తగా ఉండాలని. చిన్న పిల్లలను బయటకు సింగిల్ గా పంపించోద్దని కోరారు. అత్యవసరం అయితే తప్పా ఎవరు బయటకు రావద్దని ఆయన కోరారు

# గద్దర్ అవార్డు అందుకున్న మీసాల రాముడు



**అక్షర విజేత వీపనగండ్ల:**గిద్ద గళం రామ్ నర్సన్న ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా తొర్రూర్ లో గద్దర్ అవార్డు కార్యక్రమలను ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి 10 జిల్లాల కళాకారులను ఎంపిక చేసుకొని, గద్దర్ అవార్డ్స్ ఇవ్వడం జరిగింది .ఉమ్మడి మహబూబ్ నగర జిల్లా నుంచి అక్షయ్ రికార్డింగ్ స్టూడియో అధినేత మీసాల రాముకు ప్రొఫెసర్ కాసి, గద్దర్ అన్న కూతురు వెన్నెల, డాక్టర్ ఏపూరి సోమన్న,గిద్దె రాం నర్సన్న,అంజన్న,నలగంటి శరత్ చమర్ ల చేతుల మీదగా అవార్డు అందజేశారు.మీసాల రాముడు పాటలు పాడుతూ, ఎక్కడ అన్యాయం జరిగితే అక్కడ న్యాయం కోసం పాట, మాటలతో ప్రజలను చైతన్యం చేయడం జరిగింది, గత రాష్ట్ర ప్రభుత్వంలో కళా రత్నా అవార్డు,యువరత్న అవార్డు,దళిత రత్న అవార్డు,మరి అదే విధంగా అంబేద్కర్ నేషనల్ అవార్డు గ్రహీత, నంది అవార్డు లు ఇలా ఎన్నో అవార్డులు అందుకున్న మీసాల రాముడు, ప్రజా యుద్ధ నౌక శ్రీశేలు గద్దరన్న పేరు మీద అవార్డు అందుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. మీసాల రాముడు గద్దర్ అవార్డు రావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## తిరుమలకుంటలో ఘనంగా బోనాల జాతర



**అక్షర విజేత అశ్వారావుపేట:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలోని తిరుమలకుంటలో బోనాలు జాతర మహిళలు ఘనంగా నిర్వహించారు శ్రావణమాసం చివరి ఆదివారం కావడంతో మహిళలు బోనాలు ఎత్తి నాభిసిల(బొడ్రాయి)కి నీళ్లతో శుభ్రపరచి పూజలు నిర్వహించిన అనంతరం గ్రామ శివారులో ఉన్న ముత్యాలమ్మ తల్లికి.బోనాలు సమర్పించారు. రకరకాల పిండి వంటలు, పాలతో పయసాన్ని చేసి గ్రామ దేవతలకు సమర్పించారు. మహిళలు తమ కోరిన కోర్కెలు తీర్చేందుకు మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్దలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## 50వ డివిజన్ కాంగ్రెస్ నేత గొడవర్తి శ్రీనివాస్ఆధ్వర్యంలోవరదబాధితులకు అన్నదానం



**అక్షర విజేత ఖమ్మం :-** గత రెండు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఖమ్మం నగరంలో ని 50 డివిజన్ చెరువు కట్ట బజార్ లో నివసిస్తున్న పేద ప్రజల వందకు కు పైగా చాలా ఇండ్లు సగం వరకు నీటమునిగి నిరాశ్రులయ్యారు. నీటమునిగిన పేదల ఇండ్లను ఆదివారం ఉదయం 50వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గొడవర్తి శ్రీనివాసరావు సందర్శించి పరామర్శించారు. అనంతరం మధ్యాహ్నం గొడవర్తి శ్రీనివాస రావు ఆధ్వర్యంలో చెరువు కట్ట బజార్ పేదల కు మరియు బ్రిడ్జి క్రింద గుడిసెలు వేసుకుని నివసిస్తున్న పేదలకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన డివిజన్ ప్రజలకు సేవలందించేందుకు ఎల్లవేళల అందుబాటు లో ఉంటానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో నాయకులు తుళ్లూరు గిరి, సోమ సత్యనారాయణ, మోదుగు అరుణ్ రాజు, నూకారపు కోటేశ్వరావు, నాగుల్ మీరా తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని సహాయ సహకారాలు అందించారు.



## ఎడతెరిపిలేని వర్షం కారణంగా శిథిలావస్థకు చేరిన పాత ఇల్లు



**అక్షర విజేత/అయిజ:**అలంపూర్ నియోజకవర్గం జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణంలోని గుర్రం తోటలో 11వ వార్డులో కురువ తిమ్మప్ప70సం" మరియు కురువ నర్సింహులు 63సం"అనే అన్నదమ్ములు నివసిస్తున్నారు.వీరి తల్లిదండ్రులు నిర్మించిన దాదాపు 80 సంవత్సరాల పురాతన ఇంటిలో వీరు నివాసం ఉంటున్నారు కాలక్రమేణా ఆ ఇల్లు శిథిలావస్థకు చేరుకుంది.రైతు కూలీలు అయిన వీరికి కొత్త ఇల్లు నిర్మించుకునే స్తోమత లేక,విధిలేని పరిస్థితుల్లో ఆ శిథిల గృహంలోనే జీవితాన్ని వెళ్లదీస్తున్నారు మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఇల్లు మరింత శిథిలమైంది.తిమ్మప్ప నివసించే వైపు గోడలు బీటలు వారాయి.తెల్లవారుజామున 4 గంటల సమయంలో ఒక్కసారిగా పెద్ద శబ్దంతో వంటగది వైపు గోడ పైకప్పు కూలిపోయాయి అదృష్టవశాత్తూ అతని కుమార్తెలు భార్య,తిమ్మప్ప పక్క పడుక గదిలో నిద్రిస్తుండటంతో ప్రమాదం తప్పింది ఇట్టి ఇల్లు కూలిన విషయం తెలుసుకున్న మున్సి పాలిటీ పాలక సభ్యులు మరియు సిబ్బంది వెంటనే సంఘటనా స్థలానికి చేరుకు న్నారు.JCB మరియు ట్రాక్టర్ల సహాయంతో శిథి లాలను తొలగి ంచారు తిమ్మప్పకు ఇద్దరు వికలాంగులైన కుమార్తెలు ఉన్నారు. వృద్ధాప్యంలో అనారోగ్యంతో బాధపడుతున్న భార్య రాములమ్మతో కలిసి జీవనం సాగిస్తున్నారు రెవెన్యూ అధికారులు మరియు మున్సిపల్ కమిషనర్ ఈ అన్నదమ్ముల ఆర్థిక పరిస్థితిని,కుటుంబ పరిస్థితిని గమనించి వెంటనే తగు భద్రతా చర్యలు తీసుకో వాలని ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని,ప్రభుత్వ సహాయం అందేలా చూడాలని అధికారులను కోరుతున్నారు.

# చిన్నోనిపల్లి రిజర్వాయర్ ముంపు

### గ్రామం ప్రజలు భయ ఆందోళనలో ఉన్నారు



**అక్షర విజేత గట్టు:** గతంలో కురిసిన వర్షానికి వాటర్ రావడంతో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి మళ్లీ నిన్న రాత్రి రిజర్వాయర్లో కి కాలువ నీరు మరియు వాగులు భారీ ఉధృతంగా పారుతున్న వరద నీరు రావడంతో గ్రామం మునిగిపోయే ప్రమాదంలో ఉంది చిన్ననపల్లి గ్రామస్తులందరూ పెద్ద ఎత్తున రిజర్వాయర్ కట్ట దగ్గరికి వెళ్లి కాలువలో నీరు వెలుతాయా లేదా అని పరిశీలించడంతో అటువైపు నీళ్లు ఒక చుక్క బయటికి వెళ్లిన పరిస్థితి కావడం వెంటనే గట్టు ఎస్సై రావడం పరిశీలించి అక్కడ నీరు వెళ్లడం లేదని గమనించి కాంట్రాక్టర్ గారితో మాట్లాడి వెంటనే చిన్నోనిపల్లి గ్రామంలోకి వచ్చి వారితో మాట్లాడి అటుగా పాడుతున్న వాగులన్నింటిని పరిశీలించి చేసిన తర్వాత కచ్చితంగా మీకు గ్రామంలోకి వాటర్ రాకుండా చేస్తామని హామీ ఇవ్వడంతో ప్రజలందరూ ఊపిరి పీల్చుకున్నారు అయినప్పటికీ ఈ రోజు రాత్రి వర్షం కురిసిన ఇంకా వాగులు పారుతుండడం భయాందోళనకు గురి చేస్తున్న సంఘటన దయచేసి కలెక్టర్ గారు ఆర్డీవో గారు మరియు ఎమ్మార్వో సంబంధిత అధికారులు అందరూ అప్రమత్తమై ప్రజలను కాపాడాలని వేడుకుంటున్నారంరాత్రి కురిసిన వర్షానికి చిన్నోనిపల్లి రిజర్వాయర్ బ్యాక్ వాటర్ లో పెద్ద లైను వైరు తేగి నీటిలో పడింది దయచేసి గ్రామస్తులు ఎవరు అటువైపు వెళ్ళద్దని హెచ్చరిక చేశారు కిందిగేరి గుడి వద్ద ఉన్న వన్ ఫేస్ బుడ్డి ట్రాన్స్ఫారములు రెండు రోజులుగా పనిచేయటం లేదు కరెంటు వచ్చి ఆ ట్రాన్స్ఫారం వేరే చోటకు చేర్చినప్పటికీ గ్రామం కరెంటు లేక ప్రజలు అస్తవ్యస్తం అవుతున్నారు దోమలు పురుగు పుట్ర పాములు చేరుతాయని భయంతో కొంతమంది కావాల్సిన వాళ్ళ దగ్గరకు వేరే ఊళ్ళకు వెళ్లవలసిన పరిస్థితి ఆర్ అండ్ ఆర్ సెంటర్లో కావాల్సిన వసతులు మరియు ఉండటానికి ఇల్లు కనీసం గుడిసె కూడా వేసుకున లేని దీన స్థితిలో చిన్నోనిపల్లి భూ నిర్వాసిత రైతులు సర్వం కోల్పోయి త్యాగం చేసిన పాపానికి మాకు పడిన శిక్ష ఇది అని ప్రజలు కుమిలిపోతున్నారు పదిమంది బాగుపడతారని ఆరోజు 19 సంవత్సరాల క్రితం చిన్నోనిపల్లి రైతులు త్యాగం చేసి ఇస్తే ప్రజలకు కనీసం ఇల్లు కట్టించలేని పరిస్థితిలో గత బి ఆర్ ఎస్ పార్టీ ప్రభుత్వం చేసిన దానివల్లే మాకు ఈ గతి పట్టిందని ప్రజలు వాపోతున్నారు కానీ ఇప్పుడున్న కాంగ్రెస్ పార్టీ ప్రజల కోసం పని చేస్తుందని చిన్నోనిపల్లి గ్రామానికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ సీఎం రేవంత్ రెడ్డి గారు స్పందించి అతి త్వరలో న్యాయం చేస్తారని ఆశిస్తూ ఉన్న చిన్నోనిపల్లి గ్రామ ప్రజానీకం వచ్చి న్యాయం చేస్తారని నమ్మకంతో బ్రతుకుతున్నామని గ్రామస్తులు తెలిపారు

## అధికారుల నిర్లక్ష్యమా లేక ప్రాజెక్టు ఆయకట్టు రైతులకు శాపమా

### మాపై దయ చూపించండి మహాప్రభువు అంటున్న రైతులు - ప్రభుత్వాలు మారిన అధికారుల పని తీరు మారదా





**అక్షర విజేత అశ్వారావుపేట :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలో పెద్ద వాగు ప్రాజెక్టుకు గత జులై నెలలో అతి భారీ వర్షాలకు గండిపడిన విషయం అందరికీ వితమే. ఇద్దరు మంత్రులు స్థానిక ఎమ్మెల్యేజారే ఆదినారాయణ. పై అధికారులు పరిశీలించి. అతి త్వరలో ఆ గండి పూడ్చి రైతులకు నీరు అందించాలని ఉద్దేశంతో. వెంటనే నిధులు కేటాయించి. వేగవంతంగా పనులు మొదలుపెట్టారు.ఆ పనుల్లో భాగంగా. పెద్దవాగు ప్రాజెక్టు రింగుబండ వేసి పనులు పూర్తి చేయాల్సిన అవసరం ఉన్నది కానీ సదరు కాంట్రాక్టర్. అలసత్వమా లేక పనిలో నాణ్యత లేకపోవడం కానీ నిన్న మొన్నకురిసిన భారీ వర్షాలకు ఆ రింగుబండ. కొట్టుకుపోయింది దీనికి మూడు కోట్ల 50 లక్షల రూపాయల నిధులు కేటాయించారు. 28వ తారీకు వరకు పూర్తి చేస్తామని అధికారులు కాంట్రాక్టర్లు చెప్పారు పొంగులేటి శ్రీనివాస రెడ్డికి. హామీ కూడా ఇచ్చారు. కానీ నాసిరకం మట్టి పోయటం మట్టిని వైబ్రేటింగ్ ద్వారా గట్టిపరచక పోవడం వలన నిన్న మొన్న కురిసిన భారీ వర్షాలకు కట్ట తెగిపోయింది. దీనిలో అధికారుల కాంట్రాక్టర్ల తప్పిదాలు అనేకం ఉన్నాయి. ఈ కట్ట తెగిపోవడం వలన ఈ సంవత్సరం పాటు రైతులకు నీళ్లు ఇచ్చే పరిస్థితి లేదు. కావున ఈ పెదవాగు ప్రాజెక్టు ఆయకట్టు కింద ఉన్న రైతాంగం ఆశలు అడియాశలుగా మారాయి. ప్రభుత్వం తగు చర్యలు తీసుకొని రాబోయే వ్యవసాయ సీజన్ కైనా నీళ్లు ఇచ్చే విధంగా ఈ కట్టను గండి పూడ్చాలని ఆ ప్రాంత రైతాంగం కోరుకుంటున్నారు

# కెటి దొడ్డి కొండాపురం శ్రీకృష్ణ జన్మాష్టమి పల్లకి ఊరు ఎరిగింపు కార్యక్రమం

**- శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు - త్రైత సిద్ధాంత భగవద్గీత**

**- పల్లకిలో శ్రీకృష్ణ పరమాత్మ అందాలు - ఊరు ఎరిగింపులో భక్తుల రద్దీ**





**అక్షర విజేత కె టి దొడ్డి:** జోగులాంబ గద్వాల జిల్లా కేటి దొడ్డి గ్రామంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు భక్తులతో పల్లకి ఊరు ఎరికింపు కార్యక్రమం ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగింది కమిటీ సభ్యులు మాట్లాడుతూ శ్రీకృష్ణుడు క్రీస్తుపూర్వము 3228 సం, జూలై నెల 19వ తేదీన బహుళ అష్టమి దినమున వృషభ లగ్నములో పుట్టాడు. ఇప్పటికి 5252 సం?ల పూర్వము శ్రీకృష్ణుడు భూమిమీద పుట్టాడు. అర్థము చేసుకుంటే ఆయన జీవితమే గొప్ప జ్ఞాన సందేశము. దానిప్రకారం శ్రీకృష్ణుని జన్మలో కూడా గొప్ప జ్ఞానము ఇమిడి ఉన్నదని చెప్పవచ్చును. శ్రీకృష్ణుడు ఎదురుకాళ్ళతో పుట్టడమే ఒక విశేషమైతే, ఆయన పుట్టిన అష్టమి దినము కూడా విశేషతను సంపాదించుకొన్నది. అమావాస్య నుండి పౌర్ణమి వరకు 15 రోజులు, అట్లే పౌర్ణమి నుండి అమావాస్య వరకు 15 రోజులుండుట అందరికీ తెలిసిన విషయమే. శ్రీకృష్ణుడు పౌర్ణమి నుండి అమావాస్య వరకు గల 15 దినములందు మధ్యలో గల అష్టమి దినమునందు జన్మించాడు. 15 దినములలో పాడ్యమి నుండి సప్తమి వరకు 7 దినములు, మధ్యలో అష్టమి, తర్వాత నవమి నుండి అమావాస్య వరకు 7 దినములు గలవు. 7o1o7=15 పదిహేనును రెండు సమాన భాగములు చేయవల యునంటే 7 మరియు 7 దిన ములుగా విభజించగా ఒకటి శేషము మిగులును. ఆ ఒక్క దినము అష్టమిగా గుర్తించి, అష్టమికి ముందు 7. వెనుక 7 దినములు గుర్తించుకోవలయును. శ్రీకృష్ణుడు మధ్య దినమైన అష్టమియందే పుట్టుటకు విశేషమైన అర్థము గలదు. అదేమనగా! భగవంతుడైన శ్రీకృష్ణుడు జ్ఞానమునకు, అజ్ఞానమునకు సంధిలాంటివాడు. అజ్ఞానము నుండి జ్ఞానమునకు, జ్ఞానము నుండి అజ్ఞానమునకు పోవుటకు ఆయన కేంద్రములాంటివాడు. ఎందరో జ్ఞానులు సహితము ఆయన తన జీవితములో నడచుకొన్న పద్ధతులనూ, ఆచరణలనూ చూచి, ఆయన చెప్పిన "గీత" అంతా బాగుగానే ఉంది, కానీ ఆయన ఆచరణ మాకు నచ్చలేదు. ప్రవర్తన ముఖ్యము కదా, లోపల గుణములను బట్టియే కదా, ఎవరైనా ఆచరించేది ఆయన ఎన్ని చెప్పినప్పటికీ శ్రీకృష్ణుడు చేసిన పనులను బట్టి చూస్తే, బోధలు చెప్పినంత గొప్పవాడు కాదని తెలుస్తుందని అంటున్నారు. అటువంటివారు జ్ఞానము నుండి శ్రీకృష్ణుని ద్వారా అజ్ఞానములోనికి పోయినట్లు వారికున్న జ్ఞానము నిష్ప్రయోజనమన్నమాట శ్రీకృష్ణుడు ఏమి చెప్పాడో వారు అర్థము చేసుకోలేదన్నమాట అట్లే శ్రీకృష్ణుని చూచి ఆయన "చెప్పినది. చేయునది. చేయించునది" అంతా ఒకటేనని తెలిసినవారు జ్ఞానమువైపు సాగిపోగలరు. కావున శ్రీకృష్ణుడు అటు జ్ఞానమునకు, ఇటు అజ్ఞానమునకు మధ్యగలవాడని తెలియునట్లు అష్టమి రోజునే ఎంచుకుని పుట్టాడు. పరమాత్మ జ్ఞానయుతుడై యుండి అజ్ఞానయుతమైన ప్రపంచములోనికి అనగా జ్ఞాన ప్రకాశవంతమైన పరము నుండి అజ్ఞాన అంధకారమైన ప్రపంచములోనికి వచ్చి భగవంతునిగా పుట్టాడు. అని ఎంతో గొప్పగా చెప్పడం జరిగింది భగవద్గీత ఆధారంగానే శ్రీకృష్ణ జన్మాష్టమి చేస్తున్నామని వారు మాట్లాడడం జరిగింది పల్లకి ఊరేగింపు కార్యక్రమానికి కమిటీ తదితరులు పాల్గొన్నారు

# ఐటీ టవర్ నిర్మాణం కోసం మేల చెరువు కన్యాక్రాంతం

**గత పాలకుల నిర్లక్ష్యంతోనే మేల చెరువు కనుమరుగు - వనపర్తి ఎమ్మెల్యే మెగారెడ్డి**



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి. :** చెరువుకట్ట తొలగించడంతో రోడ్డుపై ప్రవహిస్తున్న వరద నీరుఐటీ టవర్ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం వ్యతిరేకం కాదు గత పదేళ్ల బిఆర్ఎస్ పాలకుల నిర్లక్ష్యం కారణంతోనే నాగవరం మేల చెరువు కనుమరుగైందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేగా రెడ్డి అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే తూడి మేగారెడ్డి నాగవరంలోని మేల చెరువును పరిశీలించారు.చెరువులోని వరద నీరు కొత్తకోట ప్రధాన రహదారిపై ప్రవహిస్తుండటానికి పరిశీలించిన ఎమ్మెల్యే సంబంధిత రైతులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.మేల చెరువు పరిసరాల్లో గత పాలకులకు చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారుల వెంచర్లు ఉండడం వల్ల ఐటీ టవర్ పేరుతో చెరువులు ధ్వంసం చేశారన్నారు అభివృద్ధికి, ఐటీ టవర్ నిర్మాణానికి తాము వ్యతిరేకం కాదని, కేవలం మూడు ఎకరాల ఐటీ టవర్ నిర్మాణం కోసం మేల చెరువు కట్టను తొలగించడం ముందుచూపు లేకపోవడమేనన్నారు.లిబిబిఆర్ఎస్ నాయకుల స్వార్థం కోసం నాగవరంలోని మేల చెరువును నాశనం చేశారని, త్వరలోనే నాగవరం రైతులు, ప్రజలతో అభిప్రాయం సేకరించి ఐటి టవర్ ఇక్కడే ఏర్పాటు చేయాలా? లేక ఇతర ప్రదేశంలో ఏర్పాటు చేయాలా? అనే దానిపై స్పష్టమైన నిర్ణయం తీసుకుంటావ ంన్నారు. కాకతీయుల కాలం నాటి చెరువులను కాపాడుకోవడమే కాకుండా హైడ్రా తరహాలో వనపర్తి లో కూడా వడ్రా వస్తే అక్రమ నిర్మాణాలు, చెరువుల కబ్జాలు అరికట్టేందుకు అవకాశం ఉంటుందన్నారు.వనపర్తి లో నల్లచెరువు, తాళ్లచెరువు, అమ్మ చెరువు, మరికుంట చెరువు ఇలా చాలా ప్రాముఖ్యమైన చెరువులు ఉన్నాయని, వాటిని కేవలం కొందరు వారి స్వార్థం కోసం కట్టలపై సీసీలు వేసి, కొన్ని చెట్లు నాటి, గడ్డిని ఏర్పాటు చేసి బిల్లులు చేసుకున్నారని విమర్శించారు.ఇవే డబ్బులను డబుల్బెడ్ రూమ్ దగ్గర ఖర్చు చేస్తే కనీస సౌకర్యాలు కల్పించడం జరుగుండేదన్నారు.గత పాలకులు చేసిన పొరపాట్లను కాంగ్రెస్ ప్రభుత్వం చేయదని, నియోజకవర్గ ప్రజలకు ఏవి అవసరమో అదే చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుట్లపాకల మహేష్, స్థానిక కౌన్సిలర్ జయసుధ మధుసూదన్ గౌడ్, కౌన్సిలర్ బాపనపల్లి వెంకటేష్, సమన్వయకర్త లక్కాకుల సతీష్, శివ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లంపల్లి నుండే ఎగువ ప్రాంతానికి నీరు మల్లన్న సాగర్ వరకు తరలిస్తున్నాం

**ద్విచక్ర వాహనాలు రోడ్లపైకి రావద్దు మంత్రి పొన్నం ప్రభాకర్**



**కరీంనగర్ :** నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ సూచనల మేరకు కాళేశ్వరంలోని సుందిళ్ల, అన్నారం, మేడిగడ్డ బ్యారేజీలకు వచ్చి చేరుతున్న వరద నీటిని దిగువకు వదిలేస్తున్నామని, ఎల్లంపల్లి ప్రాజెక్టుకు వచ్చిన వరదనీటిని ఎగువ ప్రాంతానికి ఎత్తిపోస్తున్నామని రాష్ట్రమంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ఆదివారంకరీంనగర్ లోయర్ మానేరు డ్యాంను సందర్శించిన సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఎల్లంపల్లి ప్రాజెక్టుకు, కడెం నారాయణ రెడ్డి ప్రాజెక్టు నుండి వస్తున్న నీటితో పాటు క్యాచ్ మెంట్ ఏరియా నుండి వచ్చి చేరిన నీటిని నంది పంప్ హౌజు మీదుగా వరద నీటిని ఎగువ ప్రాంతాలకు ఎత్తిపోసే ప్రక్రియ కొనసాగుతోందన్నారు. ఎల్లంపల్లికి వరద ఉధృతి తీవ్రం కావడంతో గేట్లు ఎత్తి దిగువ ప్రాంతాలకు కూడా వదలాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. 24 టీఎంసీల సామర్థ్యం ఉన్న లోయర్ మానేరు డ్యాంనకు 14 టీఎంసీల నీరు తరలించడం జరిగిందన్నారు. మరో వైపున మిడ్ మానేరు ప్రాజెక్టుకు ఎల్లంపల్లి నుండి నీటిని తరలించడంతో పాటు క్యాచ్ మెంట్ ఏరియాల నుండి కూడా వరద వచ్చి చేరుతోందని వివరించారు. దీంతో కొండపోచమ్మ సాగర్, రంగనాయక సాగర్, మల్లన్న సాగర్ వరకు నీటిని తరలిస్తున్నామని పొన్నం ప్రభాకర్ వివరించారు. కోదాడ వరకు కూడా వరద నీటిని తరలించే ప్రక్రియ కొనసాగుతోందని వెల్లడించారు. కాళేశ్వరం బ్యారేజీలతో సంబంధం లేకుండానే ఈ నీటిని ఎగువ ప్రాంతాలకు తరలిస్తున్నట్టుగా వివరించారు. ఎస్సారెస్పీ కూడా నిండినట్టయితే మరింత నీరు మానేరు నదికి రానుందని దీంతో మిగతా ప్రాంతాలకు కూడా నీటిని సరఫరా చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రతి నీటి చుక్కను కూడా వినియోగంలోకి తీసుకొచ్చే విధంగా ప్రణాళికలు తయారు చేశామని తెలిపారు. రాజకీయాలు చేయడం మానుకుని వ్యవసాయ రంగం అభివృద్ధి చెందాలన్న కాంక్షతో ఉండాలని సూచించారు. సాగు నీటి ప్రాజెక్టులు కళకళలాడాలని ఆకాంక్షించాలన్నారు.

**ద్విచక్ర వాహనాలు వద్దు**

భారీ వర్షాల కారణంగా ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా ఉండాలన్న లక్ష్యంతో ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఇందులో భాగంగా అన్ని రకాల చర్యలు తీసుకుంటోందని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. వరద నీరు రహదారులపైకి వచ్చి చేరడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోందని, వరద ప్రభావం తగ్గే వరకు ద్విచక్ర వాహనాలను రోడ్లపైకి అనుమతించకూడదని అధికారులను ఆదేశించామన్నారు. హైదరాబాద్ నగరంలో 141 చోట్ల వాటర్ లాగింగ్స్ పాయింట్స్ గుర్తించామని అక్కడ నీటిని నిలువు చేసేందుకు అనువైన విధంగా ప్రణాళికలు తయారు చేస్తున్నామన్నారు. అదేవిధంగా జిల్లాల్లో కూడా లో లెవల్ కాజ్ వేలను గుర్తించి అక్కడ హై లెవల్ వంతెనలు నిర్మించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. ప్రజలు కూడా వర్షాలు తగ్గే వరకు అత్యవసరమైతే తప్ప బయటకు రాకూడదని కోరారు. భారీ వర్షాలు ఏకధాటిగా పడడం లేదని, కొంత గ్యాప్ ఇచ్చిన తరువాత వర్షాలు కురుస్తుండడం వల్ల ఇబ్బందులు ఎదురు కావడం లేదన్నారు. అత్యవసర సేవలు అందించేందుకు అధికార యంత్రాంగం అన్ని వేళల్లో అందుబాటులో ఉంటారని మంత్రి వివరించారు. పార్టీ శ్రేణులు, ప్రజా ప్రతినిధులు కూడా తమ వంతుగా సహాయక చర్యల్లో నిమగ్నం కావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. మంత్రి పొన్నం వెంట ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, కలెక్టర్ పమేలా సత్పతి హాజరయ్యారు.